
# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారికి జయము జయము

మార్చి, 2024



## మహా శివరాత్రి శుభాకాంక్షలు

# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

మార్చ్, 2024

సంపుటి-3

సంచిక-3


## విషయ సూచిక



| | | |
|---|---|---|
| 01 | సంపాదకీయం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 03 | శ్రీ గణేశ పురాణం | శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య |
| 04 | శ్రీ వేంకటేశ్వర రహస్యం | శ్రీమతి నిడుముక్కల శ్రీకరి |
| 05 | పురాణంలో మహిళలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 06 | ఐశ్వర్యయోగం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 07 | ఋషిచరిత్ర | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 08 | కాశీ కథలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 09 | స్తోత్రమాలిక | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 10 | గురుదేవుల జీవన కవనము | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |


శ్రీ మహాగణాధిపతయే నమః　　శ్రీ గురుభ్యోనమః　　శ్రీ మాత్రేనమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.

**https://srivaddipartipadmakar.org**


© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.


శివ లీలలు అనంతం.ఈశ్వరానుగ్రహము కొఱకే శివగణములు,దేవతలు,మానవులు, రాక్షసులు, జంతువులు నిరంతరం తపిస్తూ ఉంటారు.కలియుగంలో జీవులు తరించడానికి సరళమైన భాషలో శివ పురాణమును పూజ్యగురుదేవులు భక్తులకు అందించారు.శివలీలామృతమును భక్తితో తెలుసుకొని తరిద్దాం

పూజ్య గురుదేవులు అందించిన పుస్తకముల కొఱకు:

https://shop.srivaddipartipadmakar.org


శ్రీ ప్రణవపీఠం

సత్యం వద - धर्मं चर

ఏలూరు



శ్రీ ప్రణవపీఠం 11వ వార్షికోత్సవాలు సందర్భంగా
పుస్తకాల రుసుము తగ్గింపు
శివపురాణం
శ్రీ మద్దేవీభాగవతము
గరుడపురాణం
GARUDA PURANAM
శ్రీ వేంకటేశ్వర విలాసం
శ్రీ కార్తీక పురాణం
ఐశ్వర్య యోగం
'మా'నవకథ
శ్రీ నీలకంఠేశ్వర వైభవము
పూజ్యగురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు, వారి తపశ్శక్తిచే రచించిన శ్రీ వేంకటేశ్వర విలాసం, ఐశ్వర్య యోగం, శ్రీ దేవీభాగవతం, శ్రీ శివమహాపురాణం, మానవకథ వంటి అపురూప గ్రంథాలను 25 శాతం తగ్గించి భక్తులకు అందించాలని శ్రీప్రణవపీఠ శిష్యబృందం సంకల్పించింది. కనుక 3 కన్నా ఎక్కువ పుస్తకాలు కొనుగోలు చేసినవారికి 25 శాతం రాయితీ ఇవ్వబడుతుంది. ఈ అవకాశం ఒక్క ఫిబ్రవరి నెల 2024 మాత్రమే అని గమనించి ఆసక్తిగల భక్తులు వినియోగించుకోగలరు.
మన ఇళ్ళలో జరుపుకునే వివాహవేడుకలు, పుట్టినరోజులు, పెళ్ళిరోజులు వంటి వాటికి బంధుమిత్రులకు ఇటువంటి పుస్తకబహుమతులు ఇవ్వడం ధర్మరక్షణమే కదా...
https://shop.srivaddipartipadmakar.org/
శ్రీ ప్రణవపీఠం (ఏలూరు)
శ్రీ రామ జయ రామ జయ జయ రామ
25 %
OFFER
UPI
BHIM

# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక

ఏలూరు


## సంపాదకీయం

### త్రికరణశుద్ధి

సాదారణంగా ఏదైనా కార్యక్రమం మొదలుపెట్టే ముందు త్రికరణశుద్ధిగా అంటూ చెప్పకోవడం పరిపాటిగా వస్తున్నటువంటి ఆచారం. ఎందుకంటే త్రికరణశుద్ధిగా చేసే పనులు విజయవంతం అవుతాయి. మనసులోనూ, మాటల్లోనూ, చేసేపనుల్లోనూ పవిత్రత, ఐక్యత కలిగి ఉండటమే త్రికరణశుద్ధి. మనసులో మెదిలే ఆలోచనలను మాటల్లో వ్యక్తపరచడం, మాటల్లో వెల్లడిచేసిన విషయాన్ని ద్వారా శుభ్రం చేసుకుంటే శరీరం కొత్త ఉత్తేజాన్ని, మనసు కొత్త ఉత్సాహాన్ని సమీకరించుకుంటాయి. అప్పడే ఏ ఉపాసనకైనా ఆసనసిద్ధి ఏకాగ్రత లభిస్తాయి. ఇలాంటి శౌచవిధిని గురించి వ్యాసుడు పద్మపురాణంలో కూడా వివరించారు. ఈ విధంగా ప్రతి రంగంలోనూ మనకు మన ఋషులు, పెద్దలూ ఎంతటి అపార జ్ఞాన నిధులు సమకూర్చారో మనకి తెలుస్తుంది. నలమహారాజు ఒకసారి



ఆచరణలో చేసి చూపించటం.త్రికరణశుద్ధిగా చేసిన పనులను భగవంతుడు మెచ్చుకుంటాడు. పరమపదాన్ని పొందటానికి మొదటి సోపానం త్రికరణశుద్ధి. మనస్సు, వాక్కు, కాయములలో శౌచాన్ని కలిగి ఉండటం. శుచీశుభ్రతలు అనేటువంటివి శరీరానికి మనస్సుకి సంబంధించినవి. శరీరము మరియు మనస్సు రెండు నిర్మలంగా ఉంటేనే చేసే ఉపాసన ఏకాగ్రం అవుతుంది. శరీరం మలినంగా ఉంటే మనస్సు ఏకాగ్రం కాకపోవచ్చు. మనస్సులో కల్మషాలు నిండి ఉంటే కూడా శరీరం కుదురుగా ఉండకపోవచ్చు. అందుకే శరీరాన్ని స్నానం తన కాళ్లు సరిగ్గా కడుక్కోకపోవడం వల్ల అక్కడి నుండి కలి ప్రవేశించి అతనిని ముప్పతిప్పలు పెట్టిన విషయం మనకు తెలిసిందే. అందుకే ఇంటికి వచ్చిన అతిధికి కాళ్లు కడుక్కోవడానికి నీళ్ళు ఇవ్వడం వంటి ఆచారాలు మన సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. త్రికరణాలలో రెండోది వచ్చేది వాక్కు సమస్త జీవరాశుల నుండి మానవాళిని వేరు చేసేది ఈ వాక్కు మాత్రమే అన్ని జంతువులకు వివిధ రకాల అరుపులు సంకేతాలతో మాత్రమే అవకాశం ఉన్నా భావవ్యక్తీకరణకు మానవుల్లోనే అవి ఉన్నతంగా ఉన్నవి.


శ్లో . కేయూరాణి న భూషయంతి పురుషం హారానచన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజాః
వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతాధార్యతే
క్షీయన్తే ఖలు భూషణాని సతతం వాగ్భూషణం భూషణం

భర్తృహరి నీతి శతకం కూడా చంద్రకాంతి లాగా ప్రకాశించే రత్నాల హారాలు, స్నాన లేపనాలు, పువ్వులు, కేశాలంకరణలు ఇవేవీ మనిషికి నిజమైన సౌందర్యాన్ని చేకూర్చలేవు. చక్కగా సంస్కరించబడిన వాక్కు ఒక్కటే మనిషికి నిజమైనటువంటి అలంకారము. మిగిలిన అలంకారాలన్నీ నశించినా, చివరకు శరీరం నశించినా, తర్వాత కూడా వాక్కు నిలిచి ఉంటుంది అని తెలియజేస్తుంది. యోగాభ్యాసంలో కూడా వాక్కుని నిరోధించటం ఒక సోపానం. అసత్య భాషణం, పరుషభాషణం, అసంబద్ధ భాషణం, పైశూన్యభాషణం (అంటే ఒకరి మీద మరొకరికి మనసుని విరిచి వేసేటువంటి మాటలు) చేయకుండటం ద్వారా వ్యర్థ ప్రలాపాలను అరికట్టాలి. పొదుపుగా మాట్లాడటం వల్ల వాక్కుపై అదుపు వస్తుంది. తరచుగా మౌనవ్రతం పాటించడం వల్ల, సత్సాంగత్యాల వల్ల కూడా వాక్శుద్ధి కలుగుతుంది. వాక్శుద్ధి, మానసిక పవిత్రతల కారణంగానే మనం మాట్లాడేటటువంటి మాటలకు బలం చేకూరుతుంది. మూడవది మానసిక శుద్ధి అపవిత్రతలను చూసినంత మాత్రాన, తాకినంత మాత్రాన మనం అపవిత్రులమయ్యామనుకోవడం సాధనకు అతిపెద్ద అవరోధం. అరిషడ్వర్గాలుగా పిలవబడే కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలు ఇవి నిరంతరం మనిషిని ఆవరించికొనే ఉంటాయి. వాటి ప్రభావం వల్ల ఆలోచనలు కలుషితమవుతాయి. జీవన గమనమే అతలాకుతలమవుతుంది. అటువంటి దుర్భర పరిస్థితి నుండి బయటపడి తమ ఆలోచన ద్వారానే మారాలంటే జపధ్యానాలే చక్కటి పరిష్కారం. చెడు భావనల నుండి మనిషిని పతనానికి చేరుకోకుండా వాటి నుండి తప్పించుకొని ఆ ఆలోచనలు శుద్ధి చేసుకోవాలంటే తప్పనిసరిగా సాధుజనుల సాంగత్యం, ప్రేమతత్త్వం అలవర్చుకోవాలి. అప్పుడే మనం పరమాత్మకు చేరువకాగలం. త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తూ పరమాత్మకు ప్రణవపీఠ భక్తులందరూ కూడా చేరువ కావాలని అనేక మంగళ శాసనాలు చేస్తున్నాను.



## వార్షికోత్సవ సభ

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ఆశీస్సులతో ప్రణవ పీఠం వార్షికోత్సవము సందర్భముగా గురుభక్తులు అందరూ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమముల గురించి అంతర్జాల వేదికపై సామాజిక మాధ్యమము జూమ్ ద్వారా నిర్వహించడం జరిగింది.శ్రీమతి గుప్తేశ్వరి గారు ఈ కార్యక్రమమునకు పర్యవేక్షకురాలి గా ఉన్నారు.



**శ్రీ రామ జయ రామ జయ జయ రామ**

# శ్రీ గణేశ పురాణం



గణపతి కవచం వదలి తక్కినవి పట్టుకొన్న వాడికి మంత్రసిద్ధి ఉండదు. ఇదంతా విన్న పార్వతి శ్రీమహావిష్ణువునకు నమస్కరించి ఇలా అన్నది — నీవే జగద్రక్షకుడవు. గణపతి కవచాన్ని లోకవ్యాప్తం చేయవలసిన బాధ్యత నీదే. విష్ణువు సరే అన్నాడు. నారదునకు ఆ సమయంలో ఒక అనుమానం వచ్చింది. నారాయణునితో ఇలా అన్నాడు —

శ్లో॥ సుతస్య త్రిదశేశస్య శంకరస్య మహాత్మనః|
విఘ్నని ఘ్నస్య యద్విఘ్నం ఈశ్వరస్య కథం ప్రభో॥

(బ్ర.వై.పు.గణపతి ఖండం.అ.18.శ్లో.2)

దేవతలు త్రిదశులు అని పిలవబడతారు. త్రిదశ అనగా 3 పదులు ముప్పది ఏండ్లు. ఎల్లప్పుడు ముప్పది ఏండ్ల వయస్సుతో ఉండగలవారు దేవతలు త్రిదశులు అని పిలవబడతారు. అటువంటి నిత్యయౌవనులైన దేవతలకు అధిపతి శంకరుడు. అంతటి మహానుభావుడైన శంకరుని పుత్రుడు గణపతి. విఘ్నాలను నాశనం చేసేవాడు. ఆయన పేరు విఘ్నఘ్నుడు. అటువంటి వానికి కూడా విఘ్నాలు కలగడమేమిటి? పైగా గోలోకాధిపతి అయిన శ్రీకృష్ణుని అంశతో జన్మించినవాడు. శనైశ్చరుని దృష్టికి ఆయన శిరస్సు తెగి క్రిందపడడం ఏమిటి? దీనికి ఏదైనా కారణముందా? నారాయణుడవైన నీవు తప్ప ఇటువంటి సందేహాలు తీర్చగలవారు మరెవ్వరూ లేరు. ఇది విన్న నారాయణుడు నారదునికి సమాధానమిస్తూ ఇలా అన్నాడు — కారణం లేనిదే ఈ సృష్టిలో ఏదీ జరగదు. కార్యకారణ నిర్ముక్తుడైన పరమాత్మ కార్యాన్నీ కారణాన్నీ తన లీలతో సృష్టిస్తుంటాడు. విఘ్నేశుని తల తెగడం వెనక కూడా ఒక ప్రాచీన కారణం ఉంది. సుమాలి, మాలి అనబడే ఇద్దరు భక్తులు శంకరనామస్మరణతో పరవశిస్తుంటారు. వారికి సూర్యునితో విరోధం ఏర్పడింది. సూర్యుడు వారిని చావగొట్టి కుష్ఠరోగం పొందమని శపించాడు. వారిరువురూ శివుని రక్షించమని ప్రార్థించారు. అప్పుడు శివుడు, భక్తవత్సలుడు కనుక మహావేగంగా అక్కడకు వచ్చి, సూర్యుని శూలంతో కొట్టగా సూర్యుడు స్పృహ తప్పి రథం నుండి క్రింద పడిపోయాడు. కశ్యప ప్రజాపతి అది చూచాడు. తన పుత్రుడైన సూర్యుని శూలంతో పొడిచినందుకు దుఃఖం పొందాడు. సూర్యుడు లేకపోవడంతో జగత్తంతా చీకట్లు అలుముకొన్నాయి. అప్పుడు కశ్యపుడు శివుని ఇలా శపించాడు —

శ్లో॥ మత్పుత్రస్య యథా వక్షః ఛిన్నం శూలేన తేఽద్యవై|
త్వత్పుత్రస్య శిరశ్ఛిన్నం భవిష్యతి న సంశయః॥

(బ్ర.వై.పు.తృ.ఖం.అ.18.శ్లో.11)

శివా! నీ శూలం వల్ల నా కొడుకు రొమ్ము చీల్చబడింది. భవిష్యత్తులో నీ కుమారుని తల కూడా తెగిపడుకాక! ఇందులో ఏ అనుమానం లేదు. ఈలోపు బ్రహ్మాదులు శివుని ప్రార్థించగా, శివుడు సూర్యుని తిరిగి ఆరోగ్యవంతునిగా చేసి రథంపై కూర్చోపెట్టాడు. కశ్యపుడు శివుని శపించిన విషయం విన్న సూర్యుడు, తండ్రిని మందలించి,

...ఇంకా ఉంది

*****

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

## శ్రీ వెంకటాద్రి పై నరసింహస్వామి – శివునితపస్సు

వేంకటాచలంపై శ్రీ నృసింహస్వామివారు కృతయుగంలో కొలువై భక్తులను అనుగ్రహిస్తున్నారు. కాలినడకన కొండకు వెళ్ళేవారికి శ్రీ నరసింహుని దర్శనం లభిస్తుంది. ఈ నరసింహుని దివ్యరహస్యాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వం దేవదర్శనుడు అని పేరు కలిగిన ఒక మహర్షి ఉండేవాడు. కృతయుగంలో మూడవ పాదంలో జన్మించిన ఈ మహర్షి వింధ్యారణ్యాలలో ఒక గురుకులం స్థాపించాడు. ఎందరో మహాత్ములును అనేక రంగాలలో ఆరితేరిన వారిని లోకానికి అందించిన సద్గురువు ఈతడు. ఇతనికి దేవలుడు అనే శిష్యుడు ఉన్నాడు. పరమ గురుభక్తి, హరిభక్తి కలిగిన మహాత్ముడు. ఒకసారి నారదుడు దేవదర్శనుని ఆశ్రమానికి వచ్చాడు. గురుశిష్యులిద్దరు ఎంతో భక్తితో నారదునికి సేవ చేసారు. పూజించారు. అప్పుడు నారదుడు దేవదర్శనునితో ఇలా అన్నాడు — దేవదర్శనా! భూమి మీద పుట్టిన వారు ఎంత గొప్పవారైనా తీర్థయాత్రలు చేయకపోతే తరించరు. నీవు కొంతకాలం ఈ గురుకుల బాధ్యత ఎవ్వరికైనా అప్పగించి యాత్రలకు బయలుదేరు. ఈ పవిత్ర భూమండలంలో భగవంతుడు అనేక దివ్యస్థలాలలో బహునామాలతో కొలువై ప్రజలను అనుగ్రహిస్తున్నాడు. సకల తీర్థదర్శనం మానవ మాత్రునివల్ల కాదు గానీ కొన్నింటినైనా దర్శించి తరించవలసినదే. దక్షిణ భారతదేశంలో సువర్ణముఖరీతీరంలో సప్తగిరిలున్నాయి. వైకుంఠం నుండి వరాహస్వామి ఆజ్ఞతో వాటిని గరుడుడు భూలోకానికి తీసుకొని వచ్చాడు. వేంకటాద్రి దర్శనం వైకుంఠ దర్శనమే. అక్కడ శ్రీ నృసింహస్వామి తనయంత తాను కొలువై



ఉన్నాడు. ప్రహ్లాదుని అనుగ్రహించిన తరువాత, అతని ప్రార్థనపై అక్కడ లక్ష్మీసమేతుడై నివసిస్తున్నాడు. ఆయన దర్శనం వల్ల నీ జన్మతరిస్తుంది. నా అనుగ్రహం వల్ల నీవు ఏ క్షేత్రానికి వెళ్ళినా, ఆ క్షేత్ర కథ, వైశిష్ట్యం నీకు తెలుస్తాయి. ఇక వెళ్ళిరా. నారదుని ఆశీస్సులు అందుకొన్న దేవదర్శనుడు తన ప్రియ శిష్యుడైన దేవలునితో కలసి తీర్థసేవలు చేసుకొంటూ భూలోక వైకుంఠమైన వెంకటాచలానికి వచ్చాడు. నరసింహస్వామి కొలువై ఉన్న పర్వతంపైకి ఎక్కి శిష్యునితో కలసి భక్తితో స్వామిని దర్శించుకొన్నాడు. అభిషేకం చేసాడు. స్తోత్రాలు పఠించాడు. దేవలునికి ఆ పర్వత మహిమను నరసింహుని పూజించిన మహాత్ముల చరిత్రలు తెలుసుకోవాలనే కోరిక కలిగింది.

...ఇంకా ఉంది

*****

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# పురాణం లో మహిళలు

## సత్యభామ



సత్యభామ సత్రాజిత్తు కుమార్తె. శ్రీకృష్ణుని అష్టభార్యలలో ఒకరు. ఈమె భూదేవి అవతారం అని విశ్వసిస్తారు. గోదాదేవి సత్యభామ అవతారం అని అంటారు. భాగవతం దశమ స్కంధంలోనూ సత్యభామ వృత్తాంతం ప్రముఖంగా చెప్పబడినది.వినాయక వ్రత కల్ప విధానములో చదివే వ్రత కథలోని శ్యమంతకోపాఖ్యానం ద్వారా సత్యభామ పరిణయ వృత్తాంతం హిందువులకు సుపరిచితం. సత్రాజిత్తు సూర్యోపాసనచే శ్యమంతకమను మణిని సంపాదించాడు. సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని ధరించి వేటకై అడవికి వెళ్ళాడు. సింహమొకటి అతడిని వెంటాడి చంపి మణిని నోటకరచుకొని పోయింది. నిజము తెలియని సత్రాజిత్తు మణి ప్రలోభముతో శ్రీకృష్ణుడే తన తమ్ముని చంపి అపహరించాడని అనుమానించి నిందపాలు చేసాడు (అంతకు పూర్వం కృష్ణుడు ఆ మణిని రాజునకిమ్మని చెప్పినందున). ఆ నింద బాపుకొనుట శ్రీకృష్ణునికి అత్యంత ఆవశ్యకమైనది. అడవిలో అన్వేషణ సాగించి, జాంబవంతుని ఓడించి, మణిని తీసుకుని నగరమునకు వెళ్ళి పురజనులను రావించి జరిగిన యథార్థమును వివరించి నింద బాపుకున్నాడు శ్రీకృష్ణుడు. నిజము తెలిసిన సత్రాజిత్తు కూడా పశ్చాత్తాపము చెంది మణిని తన కుమార్తెయగు సత్యభామను శ్రీకృష్ణునకిచ్చి వివాహము చేశాడు. ధర్మజ్ఞుడగు శ్రీకృష్ణుడు మణిని నిరాకరించి సత్యభామను స్వీకరించాడు. అలా సత్యభామను కృష్ణునికిచ్చి పెళ్ళి చేసినందుకు కోపించిన శతధన్వుడు తరువాతి కాలంలో సత్యభామను కృతవర్మ బంధువులకిచ్చి వివాహం చేస్తానని పూర్వం ఇచ్చిన మాటను సత్రాజిత్తు తప్పినందుకు కారణంగా సత్రాజిత్తును సంహరించాడు.శ్రీకృష్ణునికిసత్యభామయందు కలిగిన సంతతి - భానుడు, సుభానుడు, స్వర్భానుడు, ప్రభానుడు, భానుమంతుడు, చంద్రభానుడు, బృహద్భానుడు, కలిభానుడు, శ్రీభానుడు. నరకాసుర వధలో సత్యభామ పాత్ర గురించి వివిధ కథలు ప్రచారంలో ఉన్నాయి. తెలుగునాట అధిక ప్రచారంలో ఉన్న కథ ప్రకారం నరకాసురుడు తన తల్లి తప్ప వేరొకరిచే మరణం లేకుండా వరం పొందాడట.

...ఇంకా ఉంది

*****

# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః | శ్రీ మాత్రేనమః | శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 329 కాంతా – [ఓం ఐం హ్రీం శ్రీం కాంతాయై నమః]



ఆకట్టుకొనే అందమైన, లోకానికి అతీతమైన ఆకారం కలిగిన స్త్రీని కాంత అంటారు. కం అంటే బ్రహ్మ. బ్రహ్మేశ్వరీరూపం కలిగినది అని కూడా మరొక అర్థం. ఛందస్సులలో కాంత అనబడే ఛందస్సు రూపంలో ఉండునది అని మరొక అర్థం.

### మంత్రప్రయోగవిధానం – ఫలితం

కొందరి శరీరాకృతి చూచే వారికి ఆకర్షణీయంగా ఉండదు. అసహ్యం కలిగిస్తుంది. అటువంటి వారు ఈ మంత్రజపం చేసుకొంటే జనాకర్షణ శక్తి పొంది పనులలో విజయం సాధిస్తారు. చేమంతిపూలు, మల్లెపూలతో అమ్మవారిని పూజించి, తేనె ఎండుద్రాక్ష కలిపి నివేదించి, ఈ మంత్రాన్ని వేయిసార్లు చొప్పన పంచమి నుండి ఏకాదశి వఱకు (శుక్ల, కృష్ణ పక్షాలలో రెండింటిలోనూ) జపించాలి. ఇలా ఆరు నెలలు జపిస్తే సాధకుల శరీరాకారం చూచేవారిని ఆకర్షిస్తుంది. పనులు సులభంగా నెరవేరతాయి. నైవేద్యాన్ని జపం చేసే వారే కాక, ఇంటిలోని వారు కూడా ప్రసాదంగా తీసుకోవచ్చును.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

*****

"గురుదర్శనము చేసుకున్నాక స్త్రీలు పంచాంగ నమస్కారము, పురుషులు సాష్టాంగ నమస్కారము చేయాలి"

# ఋషి చరిత్ర

ఒకప్పుడు కశ్యప మహర్షి ఇతర మహర్షులను చూచుటకు నైమిశారణ్యమునకు వచ్చాడు. అప్పుడు అక్కడ ఉన్న ఋషుల అతనిని పూజించి, స్వామి! మాకు ఎల్లప్పుడూ నీరు లభించడం లేదు. కావున మీ పేరు మీదగా గంగానదిని భూమి మీదకు వచ్చునట్లుగా చేయమని కోరారు. వారి కోరికను మన్నించి కశ్యప మహర్షి పరమశివుని గూర్చి మహాతపస్సు చేశారు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై వరము కోరుకోమనగా గంగను భూలోకమున ప్రవహింపచేయమని కోరాడు. దానికి అంగీకరించిన పరమశివుడు తన జటాజూటం నుండి గంగానదిని ఒక పాయగా విడిచిపెట్టాడు. శివునికి నమస్కరించి గంగను నైమిశారణ్యమున ప్రవహింపజేసాడు. ఋషులు మహాసంతోషముతో ఆ గంగానదీపాయకు **కాశ్యపి** అని పేరు పెట్టారు. ఆ కాశ్యపి నది ఒడ్డున దత్తాత్రేయ, విశ్వామిత్ర,భారద్వాజ మొదలగు మహర్షులు తపస్సు చేసుకున్నారు. కశ్యప మహర్షి తపస్సు చేసిన ప్రదేశమునకు కశ్యపతీర్థమని మరియు అక్కడ నిర్మించిన కుండమునకు కాశ్యప కుండమని, అక్కడ స్థాపించిన లింగము కుశేశ్వరుడు అను పేరున ప్రసిద్ధికెక్కినదపరశురాముడు భూమిపై దండెత్తి క్షత్రియులు అనేటువంటి వారు లేకుండా చేసారు. ఆ సందర్భముగా తనకు కలిగిన బ్రహ్మహత్యాపాతకమును నివారించుకొనుటకు అశ్వమేథయాగమును చేసి భూమిని కశ్యపమహర్షికి దానముగా యిచ్చాడు. లోక సంరక్షణార్థం కశ్యపమహర్షి దానిని గ్రహించి రాజవంశములు ఏవి కూడా లేకుండా ఉండటం మంచిది కాదని తలచి భూమి అంతటిని రాజులకి ఇచ్చి తాను తపోవనమునకు కేగాడు అప్పటినుండి భూదేవికి **కాశ్యపి** అనే పేరు కూడా కలదు. ఒకరోజు కశ్యపుడు,కద్రువ సంసారసుఖమున ఉండగా ఆ సమయంలోనే అదితికి కూడా భర్తతో గడపవలన కోరిక కలుగగా నూతన వస్త్రములు ధరించి కశ్యపుని ఆశ్రమంలోకి వెళ్ళినది. అక్కడ కశ్యపుని మరియు కద్రువలను చూసి కోపముతో మీరిద్దరూ నరులుగా జన్మింపుము అని శపించినది. అందువల్లనే కశ్యపుడు వాసుదేవుడిగా కద్రువ దేవకిగా జన్మించెను. తర్వాత వారిద్దరికే శ్రీకృష్ణుడు జన్మించాడు. తదుపరి జన్మలో శ్రీరామునిగా ధశరథ,కౌసల్యలుగా విష్ణుమూర్తి వారికి జన్మించెను ఈ విధముగా శ్రీకృష్ణుడిగా,శ్రీరామునిగా పుట్టి విష్ణుమూర్తి కశ్యపుని వరమును,శాపమును నెరవేర్చెను. కశ్యపుడు చెప్పిన ధర్మసూక్ష్మాలకే కశ్యపస్మృతి అని పేరు. అదేవిధంగా కశ్యపుడు క్షమాగుణం గొప్పతనం గురించి వివరిస్తూ చెప్పిన మాటలకే కశ్యపగీత అని పేరు. అందులో ఆయన నాలుగు వేదాలు, యజ్ఞాలు, శౌచం, సత్యం, విద్య, ధర్మం, సచరాచరమయమైన జగమంతా క్షమలోనే నిలిచినాయని, తపస్స్వాధ్యాయ యజ్ఞకర్తలు, బ్రహ్మవిదులు పొందే పుణ్యగతులు క్షమావంతులు కూడా పొందగలరని బోధించాడు.సప్తఋషులలో మొదటి వాడిగా పేరుగాంచిన కశ్యపుడు మహర్షిగా, ప్రజాపతిగా, ధర్మశాస్త్ర వేత్తగా, లోకోపకారునిగా కీర్తి ప్రతిష్ఠలను పొందాడు.



*****

# కాశీ కథలు



కాశీ జీవుల పాపములను నాశనం చేస్తుంది.మనం జన్మించాము అంటే మనకు ఉన్న కర్మలను అనుభవించవలసినదే అని అర్థం. శరీరధారణ చేసిన ప్రతివాడు ఏదో ఒక రూపంలో ఎక్కడో ఒకచోట పాపం చేస్తాడు, అలానే పుణ్యం కూడా చేస్తాడు. కాయక,మానసిక, వాచిక పాపములను, పుణ్యములను తెలిసో తెలియకో జీవులు చేసి ఆ పాప/పుణ్య కర్మను అనుభవించడానికి మళ్లీ మళ్లీ జన్మను ఎత్తి జనన-మరణ చక్రబంధంలో ఇరుక్కుంటారు. పుణ్య కర్మల వలన కలిగే ఆనందానికి పొంగిపోకూడదు పాపకర్మల వలన అనుభవించే దుఃఖమునకు బాధపడకూడదు, కానీ తటస్థముగా ఉండి కర్మఫలం అనుభవించటం సామాన్యమైన విషయం కాదు. కలియుగ జీవులకు ఒక సులభోపాయమును భగవంతుడగు పరమేశ్వరుడు అందించాడు అదే కాశీ క్షేత్రము. కాశీ క్షేత్ర దర్శనం వల్ల కాశీస్మరణ వల్ల అనేక జన్మలలో చేసిన పాపములకు అనుభవించవలసిన ప్రారబ్ధమును కూడా నశింపజేయగలిగిన క్షేత్రం కాశీపట్టణం. ఇటువంటి కాశీ క్షేత్రం గురించి పూజ్య గురుదేవులు వద్దిపర్తి పద్మాకర్ గురువుగారి అనుగ్రహంతో కాశీ కథలు అనే శీర్షిక ద్వారా తెలుసుకుందాం. గత సంచికలో బ్రహ్మ దివోదాసును కలిసిన విషయాలు తెలుసుకున్నాం ఈ సంచిక లో మరిన్ని విశేషాలు తెలుసుకుందాం ఓ రాజా! నిన్ను పొగడటంలో నాకు ఎటువంటి స్వార్థము లేదు.నేను ఒక యజ్ఞమును చేయాలి అనుకుంటున్నాను అందుకోసము మీ సహాయసహకారములు కోరి వచ్చాను అని బ్రహ్మ పలికెను. కాశీ క్షేత్రములో ఒక్క జీవిని కాపాడినా మూడు లోకములను కాపాడిన ఫలితం వస్తుంది.కాశీ క్షేత్రములో ఒక్క జీవికి ఆహారము ఇచ్చిన భూమండలములో ప్రతి జీవికి ఆహారం అందజేసిన ఫలితం కలుగుతుంది,ఇంతటి శక్తి కాశీకి ఉన్నది. ఇటువంటి కాశీకి అధిపతి అయిన విశ్వనాథుడిని మాత్రం నీవు అన్య దేవతల మాదిరిగా చూడరాదు. బ్రహ్మ,విష్ణు,సూర్య, చంద్ర,అగ్ని,ఇంద్ర,వీరందరూ విశ్వనాథుడి ఆట వలన కార్యక్రమములను నిర్వహించుచున్నారు. విశ్వమే విశ్వనాథుడికి క్రీడ అయినప్పుడు ఆ విశ్వనాథుడి శక్తి ఎంతటిదో మనం ఊహించలేము. బ్రాహ్మణులు రాజులకు మంచి కోరువారు, రాజు చక్కగా పరిపాలించినప్పుడే రాజ్యం వర్ధిల్లుతుంది సంపదలు ఏర్పడతాయి తద్వారా బ్రాహ్మణులు యజ్ఞ యాగాది కార్యక్రమములను నిర్వహించటానికి ప్రజలు సహకరించగలుగుతారు,అందుకే నేను నీకు ఈ హితమును ఉపదేశించితిని. ఓ బ్రాహ్మణోత్తమా నీవు పలికిన మాటలను నేను నా మనసులో దాచుకుంటాను నేను నీకు సదా సేవకుడను,మీకు ఏమి కావాలో మరొకసారి తెలియజేయండి అని దివోదాసు పలికెను. అందుకు వృద్ధ బ్రాహ్మణ రూపంలో ఉన్న బ్రహ్మ ఓ రాజా! నేను చెప్పితిని కదా ఒక యజ్ఞమును చేయదలిచాను అనెను. అందుకు దివోదాసు మీరు యజ్ఞము చేయుటకు అవసరమైనటువంటి ధనమును వస్తువులను మరియు ఇతర పదార్థములను మా కోశాగారము నుండి తీసుకొని వెళ్ళండి అనెను

...ఇంకాఉంది

*****

# స్తోత్రమాలిక

## శ్రీ శివ కవచమ్

ఫలశ్రుతి :శివకవచాన్ని పారాయణం చేసిన వారికి ఆరోగ్యం కలుగుతుంది. ఎటువంటి శారీరిక ఇబ్బందులు కలుగవు. అపమృత్యువు తొలగుతుంది. ముఖ్యంగా మనదేశసమ్రక్షణకు పారాయణం చేయడం మంచిది.

**ఓం నమస్తే దేవేశాయ - సురాసురనమస్కృతాయ - భూతభవ్యమహాదేవాయ - హరితపింగళలోచనాయ - బలాయ - బుద్ధిరూపిణే — వైయాఘ్రవసనాచ్ఛాదాయ - అరుణాయ - త్రైలోక్యప్రభవే - ఈశ్వరాయ - హరాయ - హరితనేత్రాయ — యుగాంతకరణాయ - అనలాయ - గణేశాయ - లోకపాలాయ - మహాభుజాయ - మహాహస్తాయ - శూలినే - మహాదంష్ట్రిణే - కాలాయ - మహేశ్వరాయ - కాలరూపిణే - నీలగ్రీవాయ - మహోదరాయ - గణాధ్యక్షాయ - సర్వాత్మనే - సర్వభావనాయ - సర్వగాయ - మృత్యుహంత్రే - పారియాత్రసువ్రతాయ - బ్రహ్మచారిణే - వేదాంతగాయ - తపోంతగాయ - పశుపతయే - వ్యంగాయ - శూలపాణయే - వృషకేతనాయ - హరయే - జటినే - శిఖండినే - లకుటినే - మహాయశసే - భూతేశ్వరాయ - గుహావాసినే - వీణాపణవతాలవతే - అమరాయ - దర్శనీయాయ - బాలసూర్యనిభాయ - శ్మశానవాసినే - భగవతే - ఉమాపతయే - అరిందమాయ - భగస్యాక్షిపాతినే - పూష్ణదశననాశనాయ - క్రూరనికృంతనాయ - పాశహస్తాయ - ప్రళయకాలాయ - ఉల్కాముఖాయ - అగ్నికేతవే - మునయే - దీప్తాయ - నిశాంపతయే - ఉన్మత్తాయ - జనకాయ - చతుర్థకాయ - లోకసత్తమాయ - వామదేవాయ - వాగ్దాక్షిణ్యాయ - వామతోభిక్షవే - భిక్షురూపిణే - జటినే - స్వయంజటిలాయ - శక్రహస్తప్రతిస్తంభకాయ - క్రతవే - క్రతుకరాయ - కాలాయ - మేధావినే - మధుకరాయ - చలాయ - వాక్ సత్యాయ — వాజసనేతిసమాశ్రమపూజితాయ - జగద్ధాత్రే - జగత్కర్త్రే - పురుషాయ - శాశ్వతాయ - ధ్రువాయ - ధర్మాధ్యక్షాయ - త్రివర్త్మనే - భూతభావనాయ - త్రినేత్రాయ - బహురూపాయ - సూర్యాయుతసమప్రభాయ - దేవాయ - సర్వతూర్యనినాదినే - సర్వబాధావిమోచనాయ - బంధనాయ - సర్వధారిణే - ధర్మోత్తమాయ - పుష్పదంతాయ - అవిభాగాయ - ముఖ్యాయ - సర్వహరాయ - హిరణ్యశ్రవసే - ద్వారిణే - భీమాయ - భీమపరాక్రమాయ - ఓం నమో నమః**

*****

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# గురుదేవుల జీవన కవనము

## పంచాదశ అధ్యాయము



గురుదేవులు ప్రవచించిన గజేంద్రమోక్షణం ఒక అద్భుతం,కళ్ళకు కట్టినట్టు వారు వివరించే తీరు అద్భుతం. సామాన్యుడి నుండి పండితుడి వరకు అందరికీ అర్థము అయ్యేలాగా చెప్పగల పండితులు పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు మాత్రమే. గురుదేవులతో ఏ క్షేత్రమునకు వెళ్లినా ఆక్షేత్రము యొక్క విశేషమును,అక్కడి దేవతా మూర్తుల యొక్క వైభవమును,ఆ క్షేత్రములో చేయవలసిన కార్యక్రమములను భక్తులకు సవివరంగా అందించడం వారికి మాత్రమే ఉన్న ప్రత్యేకత. గురుదేవులు ప్రవచనం మొదలు పెడితే గంగా ప్రవాహం లాగా వెళుతూనే ఉంటుంది.గంగను శివుడు ఆపగలడు కానీ శివలీలలను చెప్పే గురువుదేవుల వాక్ ప్రవాహమును శివుడు కూడా ఆపలేరు.గురువుగారు శ్రీమద్ రామాయణమును ప్రవచనముగా హైదరాబాద్ మహానగరంలో శ్రీకృష్ణ మందిరములో అందించారు.వారి రామాయణ ప్రవచనము విన్న వారు ఎవరైనా సరే రాముడికి భక్తులుగా మారక తప్పదు.రాముడి వీరత్వమును సీత గుణములను హనుమంతుడి భక్తిని లక్ష్మణుడి ఓర్పును గురువుగారి ద్వారా విన్న ప్రతి భక్తుడికి ఆనంద భాష్పాలు రాక మానవు. గురుదేవులు శ్రీమద్దేవీ భాగవతం, మహాభారతం మార్కండేయ పురాణం, శివ పురాణం,బ్రహ్మాండ పురాణం,విష్ణు పురాణం, శ్రీమద్ భాగవతం వంటి శక్తివంతమైన పురాణములను గుంటూరు మహానగరంలోని శ్రీ శారదా పీఠములో ప్రవచించారు. శృంగేరి జగద్గురువులు మహాసన్నిధానం శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామి వారి అనుగ్రహంతో గుంటూరు శారదాపీఠములో వారు ప్రవచించినటువంటి ఈ పురాణములు విని లక్షలాదిమంది తరించారు. ఆధునిక కాలంలో సాంకేతికతను ఉపయోగించి వారి ప్రతి ప్రవచనమును యూట్యూబ్ లోని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ అఫీషియల్ చానల్ ద్వారా ప్రవచనములను భక్తులకు అందిస్తున్నారు శ్రీ హరినాథ్ గారి బృందం.ఈ సదుపాయము కారణంగా గురుదేవుల వాక్కు ప్రపంచంలోని నలుమూలలా ఉన్న తెలుగు వారు విని తరించగలుగుతున్నారు. గురుదేవులు చెప్పిన సంపూర్ణ మహాభారతము విన్న వారు ధన్యులు, బ్రహ్మాండ పురాణములో లలితోపాఖ్యానమును వారు వివరించిన తీరు పరమాద్భుతం. దేవి లలితా పరాబట్టారిక శబ్ద రూపమును ధరించి గురుదేవుల వాక్కునుండి బ్రహ్మాండ పురాణం లాగా వచ్చారా అన్న విధముగా వారు బ్రహ్మాండ పురాణమును వివరించారు.శివ పురాణములో మేనా దేవికి ఈశ్వరుడు దర్శనమిచ్చినప్పుడు, ఆ ఘట్టమును గురువుగారు చెబుతుండగా విన్న ప్రతి భక్తుడు ఈశ్వర దర్శనమును చేసుకున్నారు. పార్వతి కళ్యాణమును గురించి వారు వివరిస్తూ ఉండగా భక్తులందరూ శివపార్వతుల కళ్యాణంలో ఉన్నామా అన్న భావన కలిగేలాగా వివరించారు

.... ఇంకా ఉంది

*****

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# గుడి-బడి

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు ఇచ్చిన పిలుపుతో గురు భక్తులు అందరూ భక్తి తో గుడి-బడి కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో భాగముగా భక్తులు వారి ఊరిలోని ఒక మందిరమును శుభ్రపరచి, సంకీర్తనలు పాడి, నామ స్మరణ చేసుకొని సాధ్యమైన మేరకు అన్న దాన కార్యక్రమములు యథా శక్తిగా నిర్వహించడం జరిగింది. హైదరాబాద్, విశాఖపట్టణం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, కడప వంటి అనేక నగరములతో పాటు అనేక గ్రామములలో కూడా ఈ కార్యక్రములను గురుభక్తులు నిర్వహించడం జరిగింది. ప్రముఖ దిన పత్రికలలో కూడా గుడి-బడి కార్యక్రమ వివరాలను అందించారు.

